జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 17-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 341 పేజీలు: 4 వెల : రూ.7

# చీకట్లో.. కొత్తూరు ఆసుపత్రి









- ✻ విద్యుత్ సరఫరా నిలిచిపోయి రోగుల నరకయాతన
- ✻ సెల్‌ఫోన్ వెలుతురులోనే వైద్యసేవలు
- ✻ పట్టించుకోని రాజకీయ నాయకులు, అధికారులు
- ✻ సమావేశాలకే పరిమితమవుతున్న ఆసుపత్రి సలహా సంఘ చైర్మన్





**కొత్తూరు/శ్రీకాకుళం, మే 16 (వార్త):** పాతపట్నం నియోజకవర్గానికి తలమానికమైన కొత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి అధ్వానంగా తయారైంది. ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే చీకటిగా మారిపోతోంది. రోగులకు వైద్యులు, సిబ్బంది సెల్‌ఫోన్ వెలుతురులో సేవలు అందించాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. వార్డుల్లో రోగులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఎక్కువగా ఈ ఆసుపత్రికి గిరిజనులు వైద్యసేవలు నిమిత్తం వస్తుంటారు. నిరక్ష్యరాస్యులే ఎక్కువ కావడంతో ఎవరికి ఫిర్యాదు చేసుకోవాలో తెలియని పరిస్థితి వారిది. ఇక్కడ రోజుకు 200 నుంచి 300 వరకూ ఓపీ ఉంటుంది. ఇటీవల భారీ ఈదురుగాలులకు కొత్తూరు ప్రభుత్వం ఆసుపత్రికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సాయంత్రం నుంచి మరలా మరుసటి రోజు వరకూ విద్యుత్ పునరుద్ధరణ కాలేదు. దీంతో వైద్యులు అత్యవసర వార్డులలో సెల్ ఫోన్ వెలుతురులో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఓ వైపు ఉక్కపోత మరోవైపు అంధకారంతో రోగులు, బాలింతలు, చిన్న పిల్లలు, గర్భిణీలు నానావస్థలు పడ్డారు. ఇక్కడ జనరేటర్ అందుబాటులో లేకపోవడం, ఉన్నా అరకొర ఇన్వెర్టర్లు ఆగిపోవడంతో రాత్రంతా రోగులు నరకయాతనకు గురయ్యారు. ఆసుపత్రిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని రోగులు, వారి బంధువులు వాపోయారు.

## పట్టించుకునే నాథుడే లేడా?

జనరేటర్ సమస్యను ఆసుపత్రి సలహా సంఘ చైర్మన్, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి వైద్యసిబ్బందికి తీసుకువెళ్లినట్టు కొందరు చెబుతున్నారు. అయినప్పటికీ ఈ సమస్యకు పరిష్కారం దొరకలేదు. నేతలు కొత్తూరు ఆసుపత్రికి చుట్టపుచూపుగా వచ్చి వెళుతున్నారు తప్ప కనీస సదుపాయాలు కల్పించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఎంజీఆర్ ఎమ్మెల్యే కాకముందు ఆసుపత్రికి వచ్చి సమస్యలు తెలుసుకుని తన సొంత డబ్బులు వెచ్చించి సహాయ సహకారాలు అందించేవారని, ఎమ్మెల్యే అయిన తర్వాత పట్టించుకోవడం మానేశారన్న గుసగుసలు కొత్తూరు మండలంలో వినిపిస్తోంది. జయంతులకు, వర్ధంతులకు వచ్చి పండ్లు, రొట్టెలు ఇచ్చిపోతున్నారే తప్ప ఆసుపత్రిని గాలికొదిలేశారన్న విమర్శలు లేకపోలేదు. ఆసుపత్రిలో కొందరు వైద్యులు కూడా ఏదో వచ్చాం.. వెళ్లాం.. అన్న రీతిన ప్రవర్తిస్తున్నారని, ఇక్కడి సమస్యలను ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు.

# వీఆర్‌టీ క్వారీలో ఏమైంది?

- ✻ ముగ్గురు కార్మికుల అనుమానాస్పద మృతి
- ✻ పిడుగుపడి మృతి చెందారంటున్న గ్రానైట్ యాజమాని
- ✻ బాంబు పేలి మృతి చెందారంటున్న కుటుంబీకులు
- ✻ పోలీసుల ముందే గ్రానైట్ యజమానితో కుటుంబీకుల వాగ్వాదం ✻ దర్యాప్తు చేస్తున్నామన్న పోలీసులు



**మెళియాపుట్టి, మే 16(వార్త):** మెళియాపుట్టి మండలం దీనబంధుపురం సమీపాన దబ్బగూడ రెవెన్యూ పరిధిలోని మనీషా కూనపురెడ్డికి చెందిన వీఆర్‌టీ గ్రానైట్ క్వారీలో ముగ్గురు కార్మికులు అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. టెక్కలి మండలం పోలవరం గ్రామానికి చెందిన తిర్గంగి రామారావు(40), బడబంద అప్పన్న(35), తమిళనాడుకు చెందిన ఉంగవేణు అర్ముగం(45) శుక్రవారం ఉదయం క్వారీలో విధులకు వెళ్లి సాయంత్రం విగతజీవులుగా కనిపించారు. పిడుగుపడి మృతి చెందారని క్వారీ యజమాని, మృతుల కుటుంబాలకు సమాచారం అందించారు. అంతేగాకుండా వారు రాకముందే మృతదేహాలను ఒక వ్యాన్‌లో వేసి కొండపై నుంచి కిందకు దింపేశారు. దీంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి గ్రానైట్ యజమానితో వాగ్వాదానికి దిగారు. బాంబు బ్లాస్టింగ్ అయి ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని, యజమాని దీన్ని దాస్తున్నాడని, తాము క్వారీకి వచ్చేలోపే మృతదేహాలను ఎందుకు దించేశారని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొంది. విషయం తెలుసుకున్న పాతపట్నం సీఐ రామారావు, ఎస్ఐ రమేష్‌బాబు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. పోస్టుమార్టం చేస్తే వివరాలు తెలుస్తాయని వారు మృతుల కుటుంబీకులకు చెప్పారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే మృతుల శరీర భాగాలు ఛిద్రమైపోయాయి. పిడుగుపడితే వారి శరీరాలు ఛిద్రం కావని కాలిపోతాయని, అటువంటిది వారి శరీరాలపై తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రానైట్ క్వారీల్లో రాయిని పేల్చినపుడు ఈ ప్రమాదం సంభవించివుంటుందని, దీన్ని కప్పిపుచ్చేందుకు క్వారీ యజమానులు చూస్తున్నారని విమర్శించారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## డీహైడ్రేషన్‌కు గురవ్వద్దు

**పలాస, మే16(వార్త):** వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో పలాస-కాశీబుగ్గ ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు సూచించారు. శరీరంలో డిహైడ్రేషన్ కాకుండా ఉండేందుకు ద్రవ పదార్థాలు, మంచినీటిని ఎక్కువగా తీసుకోవాలన్నారు. పండ్లు, కూరగాయలను ఆహారంగా తీసుకోవాల్సిందిగా సూచించారు. ఉదయం 10 గంటల లోపు, సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే బయటికి రావాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చేటప్పుడు గొడుగు, టోపీ రక్షణగా వాడాలన్నారు. ప్రధాన కూడళ్ళల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ముందు జాగ్రత్తలను ప్రచారం చేసి ప్రజలను అప్రమత్తం చేసేందుకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం బీట్ ద హీట్ కార్యక్రమం నిర్వహిస్తోందని, అందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. మొక్కలను విరివిగా నాటి ఉష్ణతాపాన్ని తగ్గించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.




# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**-ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి**



**పలాస, మే16(వార్త):** ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం లో వచ్చే ప్రజా ఫిర్యాదులు ను పూర్తి స్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు సేకరించారు.ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. కాశీబుగ్గ, పలాస పరిసర ప్రాంత ప్రజలు కొరకు శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" నందు సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆయా ఫిర్యాదులను గూర్చి సంబంధిత పోలీస్ అధికారులకు తెలిపి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణలో ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సివిల్, కుటుంబ కలహాలు, ఆస్తి, కొట్లాట, మిస్సింగ్, ఇతరత్రా అంశాలపై ఫిర్యా దులు అందాయి. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని ఎస్పీ ఆదేశించారు.

# చెరువులు, కాలువల అభివృద్ధికి ప్రణాళికలు



**మందస, మే 16(వార్త):** మందస మండలంలోని చెరువులు, కాలువలు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని మందస ఎంపీడీఓ వై.వెంకటరమణ, ఏపీడీ శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, నీటి సంఘాల కార్యవర్గ సభ్యులతో, ఉపాధి హామీ ఈసీ, టీఏలతో మందస పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన సమన్వయ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులతో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న చెరువులు, కాలువల సర్వే చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నీటి వనరుల సర్వే జరగాలని, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి జి.నాగరాజు, ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్వీ శ్రీనివాసరావు, ఉపాధి హామీ పథకం ఏపీవో బీవీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మూలిపాడులో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

**-భక్తి, శ్రద్ధలతో శ్రీముక్తేశ్వర ఆలయ మారువార ప్రతిష్ఠ**

**-వేలాది మందికి అన్నదానం**



**మందస, మే 16(వార్త):** ఓ వైపు ఆధ్యాత్మిక సంకీర్తనలు.. మరో వైపు పురోహితుల వేదమంత్రాలు.. ఇంకోవైపు భక్తులు ఓం నమఃశ్శివాయనమః నామస్మరణ. ఆధ్యాత్మికతతో మూలిపాడు మారుమ్రోగింది. శ్రీముక్తేశ్వర ఆలయ సముదాయం ప్రతిష్ఠ మారు వారం సందర్భంగా భక్తి, శ్రద్ధలతో జరిగింది. వేకువ జామునుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందస మండలంలోని మూలిపాడు సమీప గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు శ్రీముక్తేశ్వరుని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కళాకారులు, భజనబృందాల సంకీర్తనలకు భక్తులు పరవశించిపోయారు. అన్ని తానై, అన్నింటా తానైన మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లారు. అర్చకుడు వినోద్ కుమార్ పాణిగ్రాహి ఆలయంలో వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. సర్పంచ్ వెంకటరావు, సరస్వతీ దంపతులు, కుమారులు హర్షవర్ధన్, చైతన్య, బొందల వెంకటరావు, జగదీశ్వరి దంపతులు, తెలుకల సురేష్ దంపతులు, తెలుకల ప్రసాద్, తులసి దంపతులు, తెలుకల డొంబురు, శ్రీముక్తేశ్వరుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. శ్రీముకేశ్వరస్వామి, సుబ్రహమణ్యస్వామి ఆలయం, బుద్ధ విగ్రహాలు, నవ గ్రహాలు ప్రతిష్ట మారు వారం సందర్బంగా ధ్వజస్థంబం, మండపం మహిళలు, భక్తులు పూజలు చేశారు. అర్చకుల ఆధ్వర్యంలో హెూమాలు జరిగాయి. అర్చకులు సంప్రదాయరీతిలో పూజలు నిర్వహించారు. భక్తులకు ఒకేసారి పలు ఆలయాలు, ఒకేచోట దర్శించుకోవడానికి అవకాశం కలగడంతో గ్రామస్తుల భక్తితన్మయత్వం చెందారు. కార్యక్రమంలో దట్టి కోదండరావు, పిట్ట భీమరావు, పసుపురెడ్డి రమేష్, ఎలుమల రాజారావు, గుసిరి నాగేశ్వరరావు, దట్టి నీలయ్య, ఇళ్ల భోగేశ్వరరావు, మందస ఎంపీటీసీ కంచి బెహరా తదితరులు పాల్గొన్నారు.

# టొయోటాను ఆదరించాలి : స్వాతీ శంకర్



**శ్రీకాకుళం, మే16(వార్త):** టొయోటా కార్లు అన్ని వర్గాల ప్రజలకు తక్కువ ధరకు అందిస్తూ, నాణ్యతలో మంచి ప్రమాణాలు పాటిస్తున్నాయని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి స్వాతి శంకర్ పేర్కొన్నారు. మండలంలోని ఎనభయ్ అడుగుల కూడలిలో మోడీ టొయోటా గ్రామీణ మహెూత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ మహెూత్సవాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్ శంకర్ సతీమణి స్వాతి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన వాహనాలు మూడు రోజులు పాటు ప్రదర్శనలో ఉంటాయని, టయోటా వారు అందిస్తున్న కార్లులో బడ్జెట్ నుండి, హై బడ్జెట్ వరకు అందరికి అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మూడు రోజుల ఆఫర్లను పొంది వాహనాలను కొనుగోలు చేయాలన్నారు. మోడీ టయోటా వైస్ ప్రెసిడెంట్ పిబి.ఆచారి మాట్లాడుతూ వాహనంపై సుమారుగా ఒకటిన్నర లక్షల రూపాయలు తగ్గింపు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పృథ్వి, సుదీర్, రవి, శివ, భాష, సర్పంచ్ గుండ భాస్కర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ కట్టడాలపై కేసు నమోదు చేయండి

**పలాస, మే16(వార్త):** ఎంతటి వారైనా ఉపేక్షించకండని, అక్రమ కట్టడాలను గుర్తించి కోర్టులో కేసు నమోదు చేయాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు హెచ్చరించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫార్మ్ కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కట్టడాలను గుర్తించి వాటిపై స్థానిక కోర్టులో కేసులు నమోదు చేయాలని కోరారు. బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ పై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో టిపిఒ వారభూషణరావు, ప్రేమ్, లావణ్య, అన్ని సచివాలయంల ప్లానింగ్ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువకునికి ఆర్థికసాయం



**మెళియాపుట్టి, మే 16(వార్త):** పరశురాంపురం పంచాయతీ తొవూరు గ్రామానికి చెందిన సవర రమేష్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయాల పాలయ్యాడు. ఆయనకు మెరుగైన చికిత్స శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ ప్రసాద్ తోపాటు మరికొంత మంది యువకులు కలిసి శుక్రవారం ఆయనను పరామర్శించి, ధైర్యాన్ని చెప్పడంతో పాటు రూ.6600 ఆర్థికసాయం చేశారు. పరామర్శించిన వారిలో పరశురాంపురం సర్పంచ్ తెంబూరు ప్రసాదరావు, ఎస్.కళ్యాణ్, ఎస్.విశ్వనాథ్, ఎస్.విజయ్ తదితరులు ఉన్నారు.

## క్రీడలతో శారీరక ఆరోగ్యం



**మందస, మే 16(వార్త):** విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, దీంతో ఆరోగ్యం కూడా కలుగుతుందని మందస శాఖా గ్రంథాలయాధికారిణి జె. విజయలక్ష్మి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు కబడ్డీ, కప్స్, మ్యూజికల్ ఛైర్ తదితర పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఆటలు ఆడాలని, దీంతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. గ్రంథాలయం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**మందస, మే 16(వార్త):** హరిపురం తెలుగుదేశం పార్టీ కార్యవర్గం సమావేశం మండల టీడీపీ నాయకుల సమక్షంలో జరిగింది. హరిపురం కమిటీ అధ్యక్షునిగా సింగుపురం వెంకట్, ప్రధాన కార్యదర్శిగా తిరుమరెడ్డి రాజేష్. ఉపాధ్యక్షునిగా టేకి సోమేశ్వరరావు, కోశాధికారిగా కనగల శ్యామకుమారి మిగతా కార్యవర్గం ఎన్నికయ్యారు. కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షుడు భావన దుర్యోధన, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి దాసరి తాతారావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, హరిపురం మాజీ ఎంపీటీసీ బైరిశెట్టి గున్నయ్య, కనగల జగ్గారావు, పుల్ల వాసు, కనగల తేజ, హరిపురం ఆసుపత్రి కమిటీ చైర్మన్ ఏర్పుల జోగారావు, అగ్గున్న జగన్నాయకులు, కొంచాడ సురేష్, మామిడి తాతారావు, సాలిన భీమారావు, సాలిన మాధవరావు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## దూరదర్శన్ పోటీలకు దివ్య ఎంపిక

**ఇచ్ఛాపురం, మే 16(వార్త):** స్వేచ్ఛా నృత్య తరంగిణి నాట్య శిక్షణాలయం గురువు మంగి దివ్యకు దూరదర్శన్ బి హై గ్రేడింగ్ పోటీలకు అవకాశం లభించింది. 2023లో ఆమె దూరదర్శన్ బి గ్రేడింగ్ పోటీల్లో పాల్గొని బి గ్రేడింగ్ ఆర్టిస్ట్ గా గెలుపొందారు. 2024 దూరదర్శన్ యాదగిరి ఛానల్ లో బి హై గ్రేడింగ్ ఆడిషన్స్ ఏప్రిల్ లో దరఖాస్తు చేయగా ఈ నెల 16న రావాల్సిందిగా ప్రోగ్రాం డైరెక్టర్ వాట్సాప్ ద్వారా తెలిపారు. ఈ పోటీలో పాల్గొన్న నాట్య గురువు మంగి దివ్య అభినయం ఏడు నిమిషాలు నాట్యం ఏడు నిమిషాలు మొత్తం 14 నిమిషాలు నాట్య ప్రదర్శన నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి దూరదర్శన్ బీ హై గ్రేడ్ ఆర్టిస్ట్ గా గుర్తింపు పత్రాన్ని అందజేయనున్నారు. దివ్యకు అకాడమీ అధ్యక్షులు గోవిందరావు, కోశాధికారి మంగి దాలమ్మ, విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.






## హెచ్‌సీ యుగంధర్‌ను పరామర్శించిన ఎస్పీ

**పలాస, మే16(వార్త):** కాశీబుగ్గ హెడ్ కానిస్టేబుల్ యుగంధర్ విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం బందోబస్తు విధుల్లో వడదెబ్బ బారిన పడి అపస్మారక స్థితికి గురయ్యాడు. దీంతో తోటి సిబ్బంది వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని హెడ్ కానిస్టేబుల్ యుగంధర్ నీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట కాశీబుగ్గ సీఐ పి. సూర్యనారాయణ ఉన్నారు.

## తక్షణమే ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలి



**పలాస, మే16(వార్త):** పలాస కాశీబుగ్గలో అర్బన్ గృహనిర్మాణ లబ్ధిదారులందరూ తక్షణమే ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు లబ్ధిదారులను కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులందరితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆయా లేఔట్లలో అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించిందని, ఈ నెలాఖరులోపు అన్ని ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఏఎఫ్ఏ రికవరీ, మంజూరు చేసిన ఇళ్లను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్.కె.పురం హౌసింగ్ లేఅవుట్ స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ ఏఈ, అన్ని సచివాలయాల మౌలిక వసతుల కల్పనా కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి శోభాయాత్ర



**పలాస, మే 16(వార్త):** శ్రీ సత్యసాయి ప్రేమప్రవాహిని దివ్యరథముతో పలాస పుర వీధుల్లో ఘనంగా శుక్రవారం శోభయాత్ర నిర్వహించారు. మల్లా పద్మజ శిష్య బృందము కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. మంగళ వాయిద్యాలు పూర్ణ కలశలు, ఎన్‌సిసి విద్యార్థులు, బాలవికాస్ పిల్లలు భక్తులు పుర ప్రముఖులతో కోలాహలంగా శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు, ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరావు, జోనల్ కన్వీనర్ బైరాగి మాస్టర్ , జిల్లా పధాధికారులు సకలాభక్తల అనాదిగుప్తా, జామి శ్రీను, కౌంతేయ, జగదీష్, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సెనేటర్ ఉమకు ఘన సన్మానం

**శ్రీకాకుళం, మే16(వార్త):** లయన్స్ క్లబ్ హర్షవల్లి అధ్యక్షుడు వావిలపల్లి జగన్నాథనాయుడు ఆధ్వర్యంలో సెనేటర్ ఉమా పాలిశెట్టికి శుక్రవారం ఘన సన్మానం చేశారు. జాతీయస్థాయిలో జేసీ నేషనల్ చైర్మన్‌కు కెప్టెన్‌గా ఆమె నియమితులైనందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్నాథనాయుడు మాట్లాడుతూ ఒక మహిళగా జాతీయస్థాయిలో గుర్తింపు రావడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ముఖ్యఅతిథి కరణం శోభారాణి మాట్లాడుతూ మహిళగా జాతీయ స్థాయిలో మరింత ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షులు హారిక ప్రసాద్ మాట్లాడుతూ జే సి ఐ గ్రీన్ సిటీ ప్రెసిడెంట్‌గా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను పాలిశెట్టి ఉమా నిర్వహించారని ఇప్పుడు గుర్తింపు రావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి మణిశర్మ, ట్రెజరర్ లక్ష్మణ్, డాక్టర్ సత్య స్వరూప్, ఉపాధ్యక్షులు తర్లాడ అప్పలనాయుడు, మజ్జి సుమన్, పాలిశెట్టి మధుబాబు, నిహార్, హారిక, జెఎన్‌టి నాయుడు, శ్రీనివాసరావు, మాధవి పాల్గొన్నారు. లయన్స్ ఆర్‌సిగా నియమితులైన డాక్టర్ చింతాడ కృష్ణమోహన్‌ని అందరూ అభినందించారు.




## స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాం : కలెక్టర్

**శ్రీకాకుళం, మే16(వార్త):** ఉపాధి అవకాశాలు కావలసిన వారికి స్థానికంగా కల్పిస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్వాభిమాన్ దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో ఆయనతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మూడవ శుక్రవారం స్వాభిమాన్ దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ జరుగుతోందన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ లో లైన్ లలో నిలుచోవడం ఇబ్బందిగా ఉంటుందని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతీ మూడవ శుక్రవారం గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించే స్వాభిమాన్ కు 12 అర్జీలు వచ్చినట్లు వివరించారు. వచ్చిన 12 అర్జీలలో పెన్షన్లు, ఉపాధి అవకాశాలు కల్పించాలని పెట్టుకున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ మెంట్, జాబ్ మేళా ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. డెఫ్ అండ్ డం వారికి స్థానికంగా సూపర్ మార్కెట్, షాపింగ్ మాల్స్, తదితర



వాటిలో ఉపాధి అవకాశాలు కల్పించినట్లు వివరించారు. పెన్షన్ అర్జీలు డిఆర్డిఎ పిడి కి పంపించి తగు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వీల్ చైర్ కావాలని ఒక అర్జీ వస్తే తక్షణమే వీల్ అందజేసినట్లు తెలిపారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పౌర విమానయాన శాఖ, తదితర వాటి ద్వారా సియస్ ఆర్ నిదులుతో ఈ నెల లేదా వచ్చే నెలలో ఒక పెద్ద ప్రోగ్రాం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీల్ చైర్లు, మొబైల్ ఫోన్లు, వినికిడి యంత్రాలు, తదితరమైనవి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే ఎడి డిజేబుల్ కు అందజేయాలన్నారు. అర్జీలు స్వీకరణలో జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్‌రాజ, డిఎంహెచ్ఓ డాక్టర్ అనిత, జిల్లా ఎంప్లాయ్ మెంట్ అధికారి సుధా, బిసి కార్పొరేషన్ అధికారి గడ్డెమ్మ, విభిన్న ప్రతిభావంతులు శాఖ ఎడి కె. కవిత పాల్గొన్నారు.

## గస్తీ విధులు పటిష్టం చేయాలి


**-పాత నేరస్థులు పై నిఘా ఉంచాలి**

**- ప్రతి రోజు గ్రామాలు సందర్శించాలి**

**-ఎస్పీ మహేశ్వర రెడ్డి**

**-టెక్కలి అర్బన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**

**టెక్కలి, మే 16(వార్త):** రాత్రి వేళలో గస్తీ విధులు పటిష్టం చేసి నేర నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన టెక్కలి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రిసెప్షన్ కేంద్రంలో రికార్డుల నిర్వహణ ప్రజా సమస్యలు పరిష్కార తదితర అంశాలను పరిశీలించి మహిళ సమస్యలకు ప్రాధాన్యత, ఇస్తూ పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి,వాటి



దర్యాప్తు,పురోగతిపై ఆరా తీసారు.రౌడీ షీటర్లు,చెడు నడత కలిగిన వ్యక్తులపై, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి గస్తీ విధులు లను మరింత పటిష్టంగా నిర్వహించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్ల్యు ను త్వరగా అమలుపరచాలన్నారు. సమస్యాత్మక గ్రామాల పై దృష్టిసారించి గ్రామస్తులతో మమేకమై ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు,గ్రామ సందర్శన, దత్తత కానిస్టేబుల్, మహిళా పోలీసుల సమన్వయంతో కట్టడి చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఎం .వి చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ట్రాఫిక్ నిబంధనలపై, రోడ్డు ప్రమాదం నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిరంతరం నిర్వహించాలని పలు అంశాలు పై సీఐ విజయ కుమార్ కు సూచనలు చేసారు.

## జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

**శ్రీకాకుళం, మే16(వార్త):** గ్లోబల్ స్టార్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కొత్తపేటలో శ్రీకాకుళం నియోజకవర్గ టీడీపీ మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్ దుంగ శ్రీధర్, శ్రీకాకుళం పట్టణ జూనియర్ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు బుర్రి మధు ఆద్వర్యంలో తంగి సత్యన్నారాయణ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లీనిక్ డాక్టర్ తంగి సౌజన్య పర్యవేక్షణలో పేద ప్రజలకు ఉచితంగా దంత పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొండు. స్వాతి..జూనియర్ ఎన్టీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాక్షించారు. దుంగ శ్రీధర్, మధు మాట్లాడుతూ మా అభిమాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భముగా జిల్లాలో నాలుగు రోజుల పాటు సామాజిక సేవా కార్యక్రమాలు



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్తపేట గ్రామానికి చెందిన ఎన్టీఆర్ అభిమానులు గంగు మల్లేసు, గెంజి రామారావు, తంగి చంద్రరావులను గోండు స్వాతికి దుస్సాలువాలతో సంతరించారు. ఈ కార్యక్రమానికి కొత్త పేట తెలుగుదేశం పార్టీ నాయకులు గంగు నాగేశ్వరరావు , గంగు పెద్ద రమణ, జి .వాసు, గంగు రాజు, శ్రీకాకుళం జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఉపాధ్యకులు పి.గోవిందరావు, పి .శ్రీనివాసరావు, బొట్ట కామరాజు, విజయ్, శ్రీనివాస కార్తిక్, లక్ష్మణ్ రెడ్డి, బాస్కర్, ఇంటి.శంకర్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు, నందమూరి అభిమానులు పాల్గొని ఎన్టీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుంగ శ్రీధర్, స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్, అధ్యక్షులు, శ్రీకాకుళం జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ , శ్రీకాకుళం బుర్రి మధు, అధ్యక్షులు ,శ్రీకాకుళం పట్టణ ఎన్టీఆర్ ఫ్యాన్స్, అధ్యక్షులు, శ్రీకాకుళం జిల్లా కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్ స్టేట్ వైడ్ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న జాతులను సంరక్షించాలి

**- పక్షులకు ఆహార,**

**నీటి వసతులు కల్పించండి**

**- లయన్స్ క్లబ్ మార్కెటింగ్ చైర్మన్**

**ఉర్లం.శివతేజ**

**శ్రీకాకుళం, మే16(వార్త):** అంతరించిపోతున్న జాతులను సంరక్షించాలని లయన్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మార్కెటింగ్ చైర్మన్ ఉర్లం శివతేజ అన్నారు. జాతీయ అంతరించిపోతున్న జాతుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న జాతులను సంరక్షించడం వల్ల కలిగే ప్రయోజనాలు అమూల్యమైనవని, వాటి సంరక్షణ బాధ్యతలో మనమంతా భాగమవ్వాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా రక్షిత వృక్ష, జంతు జాతుల జాబితాలను కలిగి ఉందని, మన స్థానిక చేపలు, మొక్కలు, ఇతర వన్యప్రాణులను అంతరించిపోకుండా కాపాడితే పర్యావరణ వ్యవస్థకు హానికలగదన్నారు. ఒకసారి అదృశ్యమైతే, అవి శాశ్వతంగా అదృశ్యమవ్వటమే కాకుండా మళ్ళీ తిరిగి రాలేవన్నారు. ఒక్క జాతిని కోల్పోవడం కూడా మిగిలిన పర్యావరణ వ్యవస్థపై వినాశకరమైన ప్రభావాలను చూపు



తుందని, ప్రాణాంతక వ్యాధులకు నివారణలను అందించడం నుండి సహజ పర్యావరణ వ్యవస్థలను మెరుగుపరుస్తుందన్నారు. ఇప్పటికే కొన్ని జాతులతోపాటు పిచ్చుకలు కూడా కనుమరుగయ్యాయని, వాటికి ఇదివరకు గూడులుండేవని, ఆహారవణాలు సైతం లేకపోవటంతో అంతరించి పోతున్నాయన్నారు. వేసవి తాపం ఎక్కువ ఉంటున్నాయని వీలైతే పక్షులకు ఒక పాత్రలో నీటిని వేసి, కొంత ఆహారాన్ని ఇంటి పైభాగంలో ఉంచాలన్నారు. ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించి పర్యావరణ పరిరక్షణలో బాగమవ్వాలన్నారు.

## ఘనంగా తిరంగా యాత్ర

**ఎల్ఎన్‌పేట, మే16(వార్త):** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో లక్ష్మీనర్సుపేటలో లయన్.డా.ఎం.కె.మిశ్రో ఆధ్వర్యంలో శుక్రవారం "తిరంగా యాత్ర" ను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల్లో జై భారత్ మాతాకీ జై జవాన్ ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలతో తిరిగారు. ఈ సందర్భంగా డా.మిశ్రో మాట్లాడుతూ త్రివిధ, పారామిలిటరీ దళాల సేవల ను శ్లాఘించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.నారాయణ రావు, సుభాష్ పండా, గ్రామ పెద్దలు వి.మల్లేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి

**-అవగాహనతోనే నివారణ సాధ్యం**

**-డెంగ్యూ నిర్ధారణకు ఎలీషా పరీక్ష ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రమే చేసుకోవాలి**

**- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**




**శ్రీకాకుళం, మే16(వార్త):** డెంగ్యూ వ్యాధి పై అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి 7 రోడ్డు జంక్షన్ వరకు నిర్వహించే ర్యాలీని డిఎంహెచ్ఓ డాక్టర్ అనిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 సంవత్సరం నుండి డెంగ్యూ కేసులలో హెచ్చు తగ్గులు ఉన్నప్పటికీ ఇంతవరకు జిల్లాలో డెంగ్యూ నిర్ధారిత మరణాలు నమోదు కాలేదన్నారు. 2021లో 117 కేసులు, 2022లో 89 కేసులు, 2023లో 54 కేసులు, 2024లో 67 కేసులు, 2025 లో ఇంతవరకు ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి డెంగ్యూకు సంబంధించి నిర్ధారణ (ఎలీషా) పరీక్షల కోసం పంపిన రక్త సీరం నమూనాలు జిల్లా ఆసుపత్రి శ్రీకాకుళంలో, జిల్లా ఆసుపత్రి, టెక్కలిలో మాత్రమే నిర్ధారణ చేస్తారని వివరించారు. డెంగ్యూ అనే వ్యాధి ఏడిస్ అనే దోమకాటువలన వ్యాప్తి చెందుతుందని తెలిపారు.

డెంగ్యూ వచ్చాక బాధపడడం కంటే రాకుండా నివారణ చర్యలను పాటించడం మేలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అనంతరం డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి ఏడు రోడ్ల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితో డెంగ్యూ నివారణ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అనిత, జిల్లా మలేరియా అధికారి పి.వి. సత్యనారాయణ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, పబ్లిక్ హెల్త్ డాక్టర్ సుధీర్, రెడ్ క్రాస్ సొసైటీ నుండి చైతన్య, సత్యనారాయణ, వాకర్స్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా ఎమ్మెల్యే శిరీష పుట్టినరోజు వేడుకలు


**పలాస, మే16(వార్త):** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న ఆశయసాధనే ధ్యేయంగా తండ్రి గౌతు శ్యామ సుందర శివాజీ అడుగుజాడల్లో నడుస్తూ సిక్కోలు శివంగి గా పేరు తెచ్చుకున్న పలాస నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలస పార్టీ కార్యాలయంలో శుక్రవారం కేకు కటింగ్ చేసిన నాయకులు,కార్యకర్తలు గౌతు శిరీషమ్మకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషేంట్ల కు పండ్లు మరియు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

**మందస, మే 16(వార్త):** రాజకీయాలకు దిక్సూచిలా పలాస ఎంఎల్ఎ గౌతు శిరీషా మారిపోయారని పలువురు వక్తలు అన్నారు. పలాస ఎంఎల్ఎ గౌతు శిరీషా జన్మదిన వేడుకలు మందస మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజకీయాల్లో శిరీషా ఉన్నతంగా ఎదిగారన్నారు. సిక్కోలు శివంగిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, పది కాలాల పాటు ఆమె చల్లగా, చక్కగా ఉండాలన్నారు. తాతకు తగిన మనవరాలుగా, తండ్రికి తగిన కుమార్తెగా శిరీషా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారన్నారు. ఎంఎల్దీగా శిరీషా పాలనలో పలాస నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. మందస మండలంలోని హరిపురంలో గలతెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎంఎస్ఏ శిరీషా పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి జరుపుకొన్నారు. అనంతరం మిఠాయిలు కూడా పంచిపెట్టారు. హరిపురం సామాజిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలను పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, పార్టీ నాయకులు దాసరి తాతారావు, డుంకురు తిరుపతిరావు, రాజాన మహేశ్, బమ్మిడి కర్రయ్య, గుంట నారాయణరావు, ఎం.నవీన్ కుమార్ యాదవ్, మెట్ట మహేశ్, ముంజేటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**బూర్ల వారింట..**

**పలాస, మే16(వార్త):** అంగరంగ వైభవంగా బూర్లు వారింట చిక్కోలు శివంగి పుట్టినరోజు వేడుకలురాష్ట్ర శ్రీశైన సాధికారిక కమిటీ మెంబర్ బూర్ల కృష్ణంరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బూర్ల ఇంటి ఆడపడుచు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష జన్మదిన సందర్భంగా కిష్టపురం గ్రామములో కృష్ణంరాజు రాష్ట్ర శ్రీశైన సాధికారిక కమిటీ మెంబర్ ఆధ్వర్యంలో తులసీరవు, బాబురావు, గ్రామ ప్రజలతోపాటు ప్రక్క గ్రామస్తులు తెలుగుదేశం కుటుంబ సభ్యులు నా కుటుంబ సభ్యులు మధ్య ఘనముగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికం పరిస్థితిప విధంగా ఉన్నా ఆడపడుచు అయిన ఎమ్మెల్యే గౌతు శిరీషకు వేడుకలు ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. మా కుటుంబం ఎల్లవేళలా ఆమెకు తోడు ఉంటామని, ఎన్ని కష్టాలు వచ్చిన నిత్యము చేదోడు వాదోడుగా అండగా ఉన్నామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్న శివంగిలా అధికార పక్షంపై విరుచుకుపడి తనదైన శైలిలో ముద్ర వేసుకుంటూ వచ్చి విజయం సాధించి తానేమిటో నిరూపించుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ వజ్జ బాబురావు,విట్టల్, హర్ష ,నాగరాజు కేక్ కట్ చేసి ఒకరినొకరు కేక్ తినిపించుకుంటూ ఆనంద ఉత్సవాల్లో గ్రామస్తులందరూ ఆనందంతో ఈ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబు రావు,విట్టల్, దువ్వాడ వంశస్థులు హర్ష, సంతోష్ కుమార్ నాయుడు, బడ్డ నాగరాజు, నిమ్మడ బాబురావు, తులసిరావు, రెళ్ల నాగరాజు, ప్రసాద్,నాయకరావు, గరుడకండి మాజీ సర్పంచ్ రామారావు , సత్యవతి, హేమ సుందర రావు, వాసు,కుర్మారావు,మహిళా సంఘాలు గ్రామ యువకులు పాల్గొని ఎమ్మెల్యే శివంగి శిరీషకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం పలాస పార్టీ ఆఫీసులో శిరీకు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు . మా కుటుంబ సభ్యులు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం ఆనవాయితీగా మా అక్క జన్మదిన సందర్భంగా కూడా మొక్కలు నాటడం కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో అందరకు కేకు, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.








## వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ

**ఆమదాలవలస, మే16(వార్త):** ఆమదాలవలస లోని కృషి విజ్ఞాన కేంద్రం లో ఎస్ఎంఏఎం అండ్ ఎఫ్ఎన్ఎస్ పథకం ద్వారా రాయితీపై రైతన్నలకు వ్యవసాయ యాంత్రీకరణ ఉపకరణములు ఎమ్మెల్యే కూన రవికుమార్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో రైతులకి సబ్సిడీ పథకాలు ద్వారా వ్యవసాయం కి ఉపయోగపడే అన్ని రకాల పరికరాలు ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. ఠైతులు సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అతి త్వరలో రైతు భరోసా అమలు చేస్తుందని చెప్పారు.

### పలాస కోర్టు ..

## అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా వెంకటరావు

**పలాస, మే16(వార్త):** పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా అడ్వకేట్ పిండి వెంకటరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ప్రభుత్వ తరఫున న్యాయ కేసులు చూసేందుకు మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఆయనకు నెలవారీగా రూ.10 వేలు గౌరవ వేతనం చెల్లించనున్నారు. నియామకానికి సంబంధించి కలెక్టర్ పంపిన ప్రతిపాదన మేరకు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## ప్రాసిక్యూషన్ బాధ్యతల్లో మార్పు

**శ్రీకాకుళం, మే16(వార్త):** సిక్కోలు 3వఅదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి కోర్టులో నడుస్తున్న క్రిమినల్ అప్పీల్ నం.23/2023 కేసులో ప్రాసిక్యూషన్ బాధ్యతలను ప్రభుత్వం మార్పు చేసింది. ఈ కేసును ప్రస్తుతం ఉన్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇప్పటికే అభియుక్తుల తరఫున హాజరైన నేపథ్యంలో, న్యాయవ్యవస్థ పట్ల నిష్పాక్షికత దృష్ట్యా బాధ్యతలను మరొక అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హోం శాఖ (కోర్ట్స్ విభాగం) నుండి జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.768 ప్రకారం జిల్లా మహిళా కోర్టుకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించారు. విజయవాడలోని ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కుమార్ విశ్వజీత్ ఆదేశాలతో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు.

## గొర్లె వెంకటరమణపై విచారణకు ఆదేశాలు

**శ్రీకాకుళం, మే16(వార్త):** ఏపీఈపీడీసీఎల్, శ్రీకాకుళంలో మాజీ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేసిన గొర్లె వెంకటరమణపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. శ్రీకాకుళం రూరల్ విభాగంలో విధులు నిర్వహించుతుండగానే 2023, మార్చి 1న ఏసీబీ వలలో ఆయన పడ్డారు. దీనికి సంబంధించి శాఖాపరమైన తుది నివేదిక ఆధారంగా విచారణ అధికారికి సమక్షంగా విచారణ చేపట్టాలని నిర్ణయించింది. ఈ కేసులో ప్రెజెంటింగ్ ఆఫీసర్‌గా శ్రీకాకుళం ఏసీబీ రేంజ్ ఇన్‌స్పెక్టర్ కె. భాస్కరరావును నియమిస్తూ ఎనర్జీ (విజిలెన్స్) శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విచారణకు అవసరమైన తదితర చర్యలు తీసుకోవాలని ఏసీబీ డైరెక్టర్ జనరల్‌కు స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ ఉత్తర్వుల్లో స్పష్టంచేశారు.

### ఉద్దానం జలాల విడుదలకు సహకరించిన..

## ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతగా ర్యాలీ

**ఇచ్ఛాపురం, మే 16(వార్త):** ఇటీవలి మున్సిపాలిటీ లో నీటి ఎద్దడి కారణం గా ప్రజలు పడ్డ అవస్థలు చూసి ఉద్ధానం ప్రాజెక్ట్ నుండి జలాలు పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు కృషి చేసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాలం అశోక్‌కు కృతజ్ఞతగా ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బి సి సాధికారత కమిటీ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి భక్తులు ర్యాలీ నిర్వహించారు. స్వేచ్ఛ వతి అమ్మవారి ఆలయం నుంచి ఈ ర్యాలీ కొనసాగింది.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం




# ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం

- తిరంగి జెండా పట్టుకుని అడుగులో అడుగు
- నగరవీధుల్లో వందేమాతరం నినాదాలు
- సిక్కోలులో కూటమి నేతల భారీ ర్యాలీ

**శ్రీకాకుళం, మే 16 (వార్త):** సిక్కోలు కేంద్రంలో దేశాభిమానం పెల్లుబికింది.. తిరంగా జెండా చేతబూని అడుగులో అడుగు వేస్తూ.. వందే మాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ.. భారీ స్థాయిలో తీరంగా ర్యాలీ సాగింది. నగరం ఒక్కసారి దేశాభిమానంతో నిండిపోయింది. ఆపరేషన్ సిందూరుకు మద్దతుగా, భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, త్రివిధ దళాల సైనికులకు అండగా ఉంటామంటూ తిరంగా ర్యాలీ చాటి చెప్పింది. అన్ని వర్గాలు పౌరులు, మాజీ సైనిక ఉద్యోగులు, కూటమి నేతలు జాతీయజెండా పట్టుకుని స్వచ్ఛందంగా ఈ తిరంగ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఏడు రోడ్ల కూడలి నుంచి ప్రారంభమై రామలక్ష్మణ జంక్షన్ వద్దకు చేరుకుంది. అక్కడ మానవహారం నిర్వహించారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా శ్రీకాకుళంలో తిరంగా ర్యాలీని నిర్వహించామన్నారు. పహల్గాంలో భారతీయులపై దాడి చేసి పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను మన సైనికులు ఆపరేషన్ సింధూర్ ద్వారా బుద్ధి చెప్పారన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ వల్లే ఇది సాధ్యపడిందన్నారు. బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌లోని ఉగ్రమూకలను మట్టుబెట్టగలిగామన్నారు. ఈ ర్యాలీలో బీజేపీ శ్రీకాకుళం జిల్లా పూర్వ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, బీజేపీ నాయకులు పూడి తిరుపతిరావు, అట్టాడ రవిబాబ్జీ, పైడి వేణుగోపాల్, శెవ్వాన ఉమామహేశ్వరి, నరేంద్ర చక్రవర్తి, బొలివి కరుణాకర్, పాలవలస వైకుంఠరావు, రాజారావు, సనపల రామారావు, చింతాడ భూషణం, టేకు మాధవ్, లలిత కుమారి, డా.పైడి సింధూర, శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్, టీడీపీ మాజీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, రిటైర్డు సైనికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నగరవాసులు పాల్గొన్నారు.

## పాతపట్నంలో...

ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన భారత సైనిక దళాలకు సంఘీభావంగా పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో శుక్రవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. పాతపట్నం టీడీపీ కార్యాలయం నుంచి ఆల్ ఆంధ్ర రోడ్డు వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం కోర్టు జంక్షన్ వద్దకు చేరుకొని మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ ఏ మాత్రం భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసిందన్నారు. దాడులు చేయాలనే ఆలోచన కూడా రాకుండా భారత్ పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం చెప్పిందని తెలిపారు. అంతర్జాతీయ వేదికపై కూడా భారత్ పాకిస్తాన్ దుశ్చర్యలను బయటపెట్టిందన్నారు. అనంతరం మాజీ సైనికులకు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సైనికులు,అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.






Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546